క్లుప్తంగా

శివస్వాముల శ్రీశైల యాత్ర



రాజోళి: మండల కేంద్రం రాజోళితో పాటు పలు గ్రామాల్లో శివస్వాములు సోమవారం ఇరుముడిని ధరించారు. స్థానిక భ్రమరాంబ అడివేశ్వర స్వామి ఆలయంతో పాటు, తుంగభద్ర నది మధ్యలోని రాంపాటి శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం పాదయాత్రగా శ్రీశైలానికి బయలుదేరారు. భ్రమరాంబ అడివేశ్వర స్వామి ఆలయంలో గణపతి పూజ అనంతరం స్వామి వారి పూజలు చేస్తూ ఇరుముడి ధరించారు. రాజోళి నుంచి 70 మంది శివస్వాములు అడవి మార్గం గుండా శ్రీశైలానికి బయలుదేరి వెళ్లారు.

శివాలయంలో ప్రత్యేక పూజలు



ఎర్రవల్లి: బీచుపల్లి పుణ్య క్షేత్రంలోని శివాలయంలో సోమవారం భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు అభిషేకాలు చేశారు. చుట్టు ప్రక్కల ప్రాంతాల నుంచి భక్తులు బీచుపల్లికి చేరుకొని స్వామి వారిని దర్శించుకున్నారు. పంచామృత అభిషేకాలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు.

ప్రత్యేక శ్రద్ధ వహించాలి

గద్వాల అర్బన్: విద్యార్థులపై తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ వీరన్న అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని కళాశాలలో విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులను తల్లిదండ్రులు గమనిస్తుండాలన్నారు. విద్యా సామర్థ్యం తదితర విషయాలపై దృష్టి పెట్టాలని సూచించారు. అదే విధంగా యువత మత్తు మందులకు బానిసలు కాకుండా చూడాల్సిన బాధ్యత తల్లిదండ్రులపై ఉందన్నారు. కార్యక్రమంలో అధ్యాపకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అర్హులను గుర్తించాలి

మానవపాడు: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల యాప్‌పై సోమవారం ఆయా గ్రామాల కార్యదర్శులకు ఎంపీడీఓ భాస్కర్ ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి ఇంటికి వెళ్లి ఈ యాప్‌లో కుటుంబ సభ్యుల పేర్లు, ఖాళీ స్థలం, ఇందిరమ్మ ఇళ్లకు అర్హులైన వారిని గుర్తించాలని కార్యదర్శులకు సూచించారు. ఈ యాప్ ద్వారా నిరుపేదలైన ఇండ్లు లేనివారిని గుర్తించి, ఇంటిస్థలం ఉన్నవారికి ఇల్లు నిర్మించుకోవడానికి అవకాశం కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

తమ్ముడిపై అన్న దాడి.. కేసు నమోదు

ఉండవెల్లి: మండలంలోని కలుగోట్ల గ్రామానికి చెందిన హరిజన నీలన్న ఇంటికి వెళ్తున్న క్రమంలో అతని అన్న హరిజన శంకర్‌కు జరిగిన తగాదాలో కర్రతో తలపై దాడి చేసినట్లు తమ్ముడు హరిజన నీలన్న ఫిర్యాదు పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఆస్తి విషయంలో తగాదాలు ఉన్నట్లు తెలిపారు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ మహేష్ తెలిపారు.

వేముల స్టేజీలో బస్సులు ఆపాలి

ఎర్రవల్లి: మండల పరిధిలోని వేముల స్టేజీలో గద్వాల డిపోకు చెందిన బస్సులు ఆపాలని పలు గ్రామాల ప్రజలు సోమవారం గద్వాల డిపో ఇన్‌చార్జి శ్రీనివాసరెడ్డికి వినతిపత్రం అందజేశారు. ప్రస్తుతం వేముల స్టేజీలో కాకుండా ముందు స్టేజీలో బస్సులు ఆపడం వల్ల వేముల, బట్లదిన్నె, చాగాపురం, షాబాద్ తదితర గ్రామాల నుంచి వచ్చే ప్రయాణికులు నిత్యం ఇబ్బందులు పడుతున్నట్లు తెలిపారు. గతంలో వినతులు ఇచ్చినా పట్టించుకోవడం లేదని వాపోయారు. కార్యక్రమంలో నాయకులు జగదీశ్వరెడ్డి, సూరి, ప్రవీణ్, మహేష్, వెంకట్రాముడు, భాస్కర్, శ్యామ్, నాగేశ్, బీసన్న, ఆయా గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ఇన్‌చార్జిని కలిసిన నాయకులు

అలంపూర్ : కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఇన్‌చార్జి దీపాదాస్ మున్షీని ఏఐసీసీ కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే ఎస్‌ఏ సంపత్ కుమార్, రాష్ట్ర టెలికాం అడ్వైజరీ కమిటీ సభ్యుడు ఇస్మాయిల్ హైదరాబాద్‌లో మర్యాద పూర్వకంగా కలిశారు. శాలువాతో ఘనంగా సత్కరించారు. అలంపూర్‌లో పార్టీ బలోపేతం తదితర అంశాలపై చర్చించినట్లు తెలిపారు. కార్యక్రమంలో నారయణపురం సతీష్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు.

యథేచ్ఛగా మట్టి తరలింపు

ఎస్పీ దృష్టికి తీసుకెళ్లినా ఆగని దందా

గద్వాల(గట్టు) : అనుమతులు లేకుండా పట్టపగలే మట్టిని తరలిస్తున్నా పట్టించుకునే వారే కరువయ్యారు. ఇంటి నిర్మాణం కోసం ట్రాక్టర్ మట్టిని తరలిస్తున్నా, నిబంధనల పేరుతో సామాన్యులను ఇబ్బంది పెట్టే పోలీసులు, చిన్నోనిపల్లె పునరావాస కేంద్రం యర్రగట్టు మట్టిని పెద్ద ఎత్తున తరలిస్తున్న పట్టించుకోవడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఎర్రగట్టు నుంచి జేసీబీ, ట్రాక్టర్ల ద్వారా పెద్ద ఎత్తున మట్టిని తరలిస్తున్న విషయం సోమవారం సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారింది. అక్రమ మట్టి తరలింపు వ్యవహారంపై పునరావాస కేంద్రంలోని వారు నేరుగా డయల్ 100కు సమాచారం ఇచ్చారు. పెద్దగా పట్టించుకోక పోవడంతో కొంత సమయం అనంతరం నేరుగా జిల్లా ఎస్పీ దృష్టికి తీసుకు వచ్చినట్లు గ్రామ యువకులు తెలిపారు. అయినా సరే పునరావాస కేంద్రం యర్రగట్టు నుంచి ఎర్రమట్టిని ఉదయం నుంచి సాయంత్రం దాకా ట్రాక్టర్లలో తరలించినట్లు చిన్నోనిపల్లె పునరావాస కేంద్రానికి చెందిన యువకులు తెలిపారు. అక్రమ మట్టి తరలింపు వ్యవహారాన్ని పోలీసులతో పాటుగా రెవెన్యూ అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోవడం లేదని వీరేష్ అనే యువకుడు పేర్కొన్నాడు. అక్రమ మట్టి తరలింపు వ్యవహారంపై ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని గ్రామ యువకులు కోరుతున్నారు.



చిన్నోనిపల్లె యర్రగట్టు దగ్గర తరలిస్తున్న మట్టి

'తెలంగాణ తల్లి కాదు.. కాంగ్రెస్ తల్లి'



మాట్లాడుతున్న బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు కుర్వ విజయ్‌కుమార్

గద్వాల అర్బన్: తెలంగాణ తల్లి రూపురేఖలను మార్చి కాంగ్రెస్ తల్లిగా మర్చారని బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు కుర్వ విజయ్‌కుమార్, నాగర్‌దొడ్డి వెంకట్రాములు మండిపడ్డారు. తెలంగాణ తల్లి రూపం మార్చి తెలంగాణ అస్థిత్వాన్ని దెబ్బతీసేలా వ్యవహరిస్తున్న సీఎం రేవంత్ రెడ్డి తీరును నిరసిస్తూ సోమవారం జిల్లా కేంద్రంలోని బీఆర్‌ఎస్ పార్టీ కార్యాలయంలో తెలంగాణ తల్లి విగ్రహానికి పాలభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. 2007లో ఉద్యమ సమయంలో కవులు, కళాకారులు, ఉద్యమకారులు, ప్రొఫెసర్లు చర్చలు జరిపి తెలంగాణ తల్లి రూపాన్ని ప్రతిష్ఠించారన్నారు. నేడు కాంగ్రెస్ తెలంగాణ తల్లి ప్రతిరూపాన్ని మార్చి ఆవిష్కరించడం తెలంగాణ రాష్ట్ర అకాంక్షలు, తెలంగాణ అస్తిత్వం, ఆత్మగౌరవాన్ని దెబ్బతీస్తున్నారన్నారు. బీఆర్‌ఎస్ అధికారంలోకి వచ్చిన తర్వాత కాంగ్రెస్ తల్లిని గాంధీభవన్‌కు తరలించి, స్వరాష్ట్ర తెలంగాణ తల్లిని అంగరంగ వైభవంగా అదే సచివాలయంలో ప్రతిష్ఠించి తీరుతామని స్పష్టం చేశారు. అదానీ, రేవంత్ రెడ్డి చీకటి ఒప్పందాలపై నిరసన తెలుపుతున్న బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలను అరెస్టు చేయడాన్ని ఖండించారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్వీ జిల్లా కో ఆర్డినేటర్ కుర్వ పల్లయ్య, మాజీ జెడ్పీటీసీ బాసు శ్యామల, టవర్ మక్బూల్, మాజ్, బీచుపల్లి, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

ఆక్రమణదారులపై చర్యలు తీసుకోవాలి..

గద్వాల అర్బన్: వ్యవసాయ మార్కెట్ యార్డ్ ప్రహరీ గోడ పక్కన్న అక్రమంగా నాలా నిర్మిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు కుర్వ విజయ్‌కుమార్ డిమాండ్ చేశారు. సోమవారం జిల్లా కేంద్రంలోని మార్కెట్ యార్డ్ పక్కన నిర్మిస్తున్న నాలాను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కొంత మంది అక్రమంగా నాలాపై ఉద్దేశ్యపూర్వకంగా బ్రిడ్జివేసి షాపింగ్ కాంప్లెక్స్‌ను నిర్మించే కుట్ర జరుగుతోందన్నారు. నిబంధనలకు విరుద్ధంగా నిర్మిస్తున్న నాలాను తొలగించి, దానికి బాధ్యులైన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం మార్కెట్ యార్డ్ అధికారికి వినతి పత్రం అందజేశారు.

నాణ్యమైన ఆహారం అందించాలి



విద్యార్థులతో మాట్లాడుతున్న తహసీల్దార్ నరేందర్

ఇటిక్యాల: విద్యార్థులకు చదువుతో పాటు నాణ్యమైన ఆహారం అందించాలని తహసీల్దార్ నరేందర్ అన్నారు. సోమవారం మండల పరిధిలోని గోపల్ దిన్నె ప్రాథమిక పాఠశాలను ఆయన సందర్శించారు. విద్యార్థులతో ముచ్చటించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రతి రోజు వంట పరిశీలించిన తర్వాతే విద్యార్థులకు వడ్డించాలని ఉపాధ్యాయులకు సూచించారు. కార్యక్రమంలో ఆర్‌ఐ భీమ్‌సేన్‌రావ్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

మాజీ సర్పంచ్‌ల ముందస్తు అరెస్ట్



ఉండవెల్లి పోలీస్ స్టేషన్‌లో మాజీ సర్పంచ్‌లు

ఉండవెల్లి: చలో అసెంబ్లీ ధర్నాకు వెళ్తున్న నేపథ్యంలో మండల కేంద్రంలో మాజీ సర్పంచ్‌లను పోలీసులు ముందస్తు అరెస్ట్ చేశారు. సోమవారం మాజీ సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడు సురవరం లోకేశ్వర్ రెడ్డి, మాజీ సర్పంచులు శేషన్ గౌడ్, శివ రాములు, జనార్దన్ రెడ్డి, భాస్కర్ నాయుడు, తదితరులను ముందస్తు అరెస్ట్ చేసినట్లు హెడ్ కానిస్టేబుల్ ప్రసాద్ పేర్కొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల అందజేత



సీఎం సహాయ నిధి చెక్కు అందజేస్తున్న సాయి సాకేత్‌రెడ్డి

గద్వాల(ధరూరు) : మండల పరిధిలోని ఆయా గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు సీఎం సహాయ నిధి ద్వారా మంజూరైన చెక్కులను ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి తనయుడు సాయి సాకేత్‌రెడ్డి అందజేశారు. సోమవారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మండల పరిధిలోని కోతులగిద్ద, కొత్తపాలెం, నెట్టెంపాడు, జాంపల్లి గ్రామాలకు చెందిన వారికి చెక్కులు అందజేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు గణపతి, రంగస్వామి, నాయకులు భీంరెడ్డి, మాజీ ఎంపీటీసీ రఘువర్ధన్‌రెడ్డి పాల్గొన్నారు.

అన్నదాన సత్రం వద్ద బారులు



అలంపూర్ ఆలయాల్లో అన్నదాన సత్రం వద్ద బారులు తీరిన భక్తులు

అలంపూర్ : దక్షిణ కాశీ అలంపూర్ క్షేత్రంలోని నిత్య అన్నదాన సత్రం వద్ద భక్తుల రద్దీ నెలకొంది. శ్రీజోగుళాంబ, బాలబ్రహ్మేశ్వర స్వామి ఆలయాల హుండీ లెక్కింపు సోమవారం జరిగింది. ఈ సందర్భంగా హుండీ లెక్కింపునకు భక్తులు భారీగా హాజరయ్యారు. అదే సమయంలో సాధరణ భక్తులు సైతం పెద్ద సంఖ్యలో ఆలయానికి వచ్చారు. ఈ నేపథ్యంలో మధ్యాహ్నం అన్నప్రసాదానికి ఆలయ సముదాయంలో భక్తులు బారులు తీరారు. గతంలో ఎన్నడు లేని విధంగా అన్నదాన సత్రం వద్ద రద్దీ ఉన్నట్లు ఆలయ అధికారులు తెలిపారు.

విద్యా వలంటీర్లను నియమించాలి



వినతిపత్రం అందజేస్తున్న ఎంవీ ఫౌండేషన్, సీఆర్‌పీఎఫ్ సభ్యులు

శాంతినగర్ : వడ్డేపల్లి, రాజోళి మండలాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా వలంటీర్లను నియమించాలని కలెక్టర్ కార్యాలయంలో సోమవారం పలువురు వినతిపత్రం సమర్పించారు. ఎంవీ ఫౌండేషన్, సీఆర్‌పీఎఫ్ కన్వీనర్ల ఆధ్వర్యంలో గ్రీవెన్స్ డే సందర్భంగా వినతిపత్రం సమర్పించి సమస్య వివరించారు. వడ్డేపల్లి మండలానికి 26 మంది, రాజోళి మండలానికి 30 మంది విద్యా వాలంటీర్లు నియమించాలని కోరారు. కార్యక్రమంలో ఫౌండేషన్ మండల కోఆర్డినేటర్ హనిమిరెడ్డి, బుచ్చన్న, వెంకటేశ్వర్లు, నరసింహ, చిన్నయ్య, హనుమంతు, ఈశ్వరన్న, శేఖర్, కిరణ్‌కుమార్ రెడ్డి పాల్గొన్నారు.

అదనపు కలెక్టర్‌కు వినతిపత్రం..

గద్వాల(కేటీదొడ్డి): మండలంలో ఉపాధ్యాయుల కొరత ఉన్నందు విద్యా వాలంటీర్లను నియమించాలని సీఆర్పీఎఫ్ మండల కన్వీనర్లు సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో అదనపు కలెక్టర్ నర్సింగరావుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడూతూ.. ఉపాధ్యాయుల కొరత ఉన్నందున బడి బయటి పిల్లలు కూలీ పనులకు పోతున్నారని దీనిపై చర్యలు తీసుకుని విద్యా వాలంటీర్లను నియమించాలని కోరారు. కార్యక్రమంలో వీరన్న, తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారంలో ముందుండాలి



టీయూసీఐ జిల్లా అధ్యక్షుడు కృష్ణ

గద్వాల : జిల్లాలోని గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో నూతన కార్యవర్గం ముందుండి వారి సమస్యలు పరిష్కరం దిశగా ముందుకెళ్లాలని టియూసీఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సూర్యం, సీపీఐ ఎంఎల్ మాస్ లైన్ ఉమ్మడి జిల్లా కార్యదర్శి రామచందర్ అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలో ఆ సంఘం కార్యాలయంలో జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. టీయూసీఐ జిల్లా కోశాధికారి, గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి బాధ్యతల నుంచి జమ్మిచేడు కార్తీక్‌ను తొలగిస్తున్నట్లు పేర్కొన్నారు. అనంతరం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. కార్యక్రమంలో పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు హరీష్, యూనియన్ నాయకులు భీమన్న, రంగన్న, వెంకట్రామ్ రెడ్డి, నాగరాజు, రంగమ్మ, కురుమన్న తదితరులు పాల్గొన్నారు.

కనుల పండువగా రథోత్సవం



కొబ్బరికాయ కొట్టి రథాన్ని ప్రారంభిస్తున్న గ్రామ పెద్దలు

గద్వాల(కేటీదొడ్డి): మండలంలోని చింతల కుంటలో వెలసిన శ్రీఆంజనేయ స్వామి జాతర బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం రాత్రి రథోత్సవం ఘనంగా నిర్వహించారు. గ్రామ పెద్దలు రథానికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఉత్సవ మూర్తులను హంస వాహనంపై ఊరేగించారు. కార్యక్రమంలో నిర్వాహకులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక

ఎర్రవల్లి: మండల కేంద్రంలోని ఏకశిల పాఠశాలకు చెందిన 8మంది విద్యార్థులు రాష్ట్రస్థాయి హ్యాండ్ బాల్ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల డైరెక్టర్ విష్ణువర్ధన్‌రెడ్డి సోమవారం తెలిపారు. ఇటీవల జిల్లా కేంద్రంలో నిర్వహించిన జిల్లా స్థాయి జూనియర్ హ్యాండ్ బాల్ పోటీల్లో ప్రతిభ కనబర్చి రాష్ట్రస్థాయికు ఎంపికైనట్లు తెలిపారు. ఎంపికైన విద్యార్థులు ఈ నెల 12 నుంచి 14వరకు హైదరాబాద్‌లో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొననున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులను అభినందించారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి శ్రీనివాస్‌రెడ్డి, ప్రిన్సిపాల్ రామాంజనేయులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా అయ్యప్ప పడిపూజ

మానవపాడు: మండలంలోని పల్లెపాడులో గురుస్వాముల ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా అయ్యప్ప పడిపూజ నిర్వహించారు. స్వామియే శరణం అయ్యప్ప నామస్మరణతో స్వాములు పారవశ్యంలో మునిగిపోయారు. కార్యక్రమంలో అయ్యప్ప స్వామి భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

ఎంపీటీసీల సంఖ్య పెంచాలి



మాట్లాడుతున్న బీజేపీ జిల్లా అధ్యక్షుడు రామచంద్రారెడ్డి

అయిజ: జిల్లాలో ఎంపీటీసీ, వార్డ్ కౌన్సిలర్ల సంఖ్య పెంచాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు రామచంద్రారెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఆయన పాల్గొన్నారు. పెరిగిన జనాభా, ఓటర్లకు అనుగుణంగా జిల్లాలోని మండలాల్లో అదనంగా ఎంపీటీసీ స్థానాలు పెంచాలని కోరారు. అదే విధంగా జిల్లాలోని నాలుగు మున్సిపాలిటీల్లో వార్డు కౌన్సిలర్ల స్థానాలు పెంచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శిలు భగత్‌రెడ్డి, ప్రదీప్ కుమార్, లక్ష్మణ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

విద్యాభివృద్ధికి కృషి చేద్దాం



నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులు

అలంపూర్ : జిల్లాలో విద్యా అభివృద్ధికి కలిసికట్టుగా కృషి చేద్దామని టీఎస్ యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు రమేష్ అన్నారు. పట్టణంలోని హరిత టూరిజం హోటల్‌లో టీఎస్ యూటీఎఫ్ జిల్లా మహాసభ సోమవారం నిర్వహించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ మనోరమ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా నూతన కమిటీని రాష్ట్ర కార్యదర్శులు రవిప్రసాద్ గౌడ్, రవికుమార్, జిల్లా అధ్యక్షుడు తిప్పన ఆధ్వర్యంలో ఎన్నుకున్నట్లు తెలిపారు. అధ్యక్షులుగా డి. రమేష్, ప్రధాన కార్యదర్శిగా ఎం. గోపాల్, ఉపాధ్యాక్షులుగా హెచ్. రమాదేవి తదితర సభ్యులను ఎన్నుకున్నారు. వారు మాట్లాడుతూ.. పాఠశాలలో విద్యా వసతుల కల్పనకు తమ వంతుగా కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర మాజీ కోశాధికారి కిష్టయ్య, ఎంఈఓ రాములు, యూటీఎఫ్ సీనియర్ నాయకులు మాబుసాబ్, సలీం, సుజ్ఞానం పాల్గొన్నారు.

నేడు సీఎం కప్ క్రీడా పోటీలు..

అలంపూర్ : ఈ నెల 10న సీఎం కప్ క్రీడా పోటీలు నిర్వహిస్తున్నట్లు ఉండవెల్లి ఎంఈఓ శివప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. అలంపూర్ చౌరస్తాలోని ప్రయాగ్ పాఠశాలలో ఉదయం 9.30 గంటలకు క్రీడా పోటీలు ప్రారంభించనున్నట్లు పేర్కొన్నారు.

రేపు సీఎం కప్ క్రీడలు ప్రారంభం

అలంపూర్ రూరల్ : పట్టణంలోని మాంటిస్సోరి పాఠశాలలో 11వ తేదీ బుధవారం సీఎం కప్ క్రీడలు ప్రారంభించనున్నట్లు ఎంపీడీఓ పద్మావతి సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. కబడ్డీ, వాలీబాల్, ఖోఖో విభాగాల్లో పోటీలు నిర్వహిస్తారన్నారు. మండలంలోని ఉన్నత పాఠశాలల విద్యార్థులు పాల్గొంటారని, ప్రారంభ కార్యక్రమానికి తహసీల్దార్ , కమిషనర్, ఆయా పాఠశాలల పీఈడీ, పీఈటీ హాజరౌతారని పేర్కొన్నారు.

రేపటి నుంచి సీఎం కప్ క్రీడపోటీలు..

గద్వాల : జిల్లా కేంద్రంలోని ఇండోర్ స్టేడియంలో ఈ నెల 11, 12వ తేదీల్లో ఉదయం 10 గంటలకు మండల స్థాయి సీఎం కప్ క్రీడా పోటీలు నిర్వహించనున్నట్లు ఎంపీఓ చంద్రకళ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. అండర్–14, అండర్– 19 విభాగంలో కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, అథ్లెటిక్స్ తదితర క్రీడలు నిర్వహించనున్నట్లు తెలిపారు. మండలంలోని క్రీడాకారులు గ్రామ కార్యదర్శుల వద్ద తమ పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు.

రేపటి నుంచి క్రీడా పోటీలు..

గద్వాల(మల్దకల్) : మండల కేంద్రంలోని క్రీడా మైదానంలో సీఎం కప్ మండల స్థాయి క్రీడా పోటీలు బుధవారం నిర్వహిస్తున్నట్లు ఇన్‌చార్జి ఎంఈఓ సురేష్ తెలిపారు. మండలంలోని అన్ని పాఠశాలకు చెందిన క్రీడాకారులు ఈ పోటీల్లో పాల్గొని క్రీడా నైపుణ్యాన్ని ప్రదర్శించాలన్నారు. ఉదయం 9గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు కబడ్డీ , ఖోఖో, వాలీబాల్ పోటీలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.

ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు



రాజోళిలో ప్రార్థనలు చేస్తున్న ఆర్‌డీటీ కాలనీ వాసులు



అయిజలో ఎంబీ బేతేలు చర్చిలో క్రిస్మస్ వేడుకలకు హాజరైన క్రైస్తవులు

రాజోళి: క్రీస్తు పుట్టుకతో ప్రపంచానికి మేలు జరిగిందని పాస్టర్ దేవన్న అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని ఆర్‌డీటీ కాలనీలో క్రిస్మస్ ముందస్తు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా క్రీస్తు పుట్టుక ఆయన భూలోకానికి వచ్చిన తర్వాత జరిగిన మేలును వివరించారు. ప్రతి ఒక్కరు ప్రార్థనలతో ఆయన రాకను ఘనంగా ఆహ్వానించాలన్నారు. కార్యక్రమంలో సంఘ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

అయిజ: మండల కేంద్రంలోని ఎంబీ బేతేలు చర్చిలో ఆదివారం రాత్రి సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. చర్చి పాస్టర్ సీమోను ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాస్టర్ యోనాతాన్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన వేడుకల విశిష్టత గురించి వివరించారు. కార్యక్రమంలో సంఘం పెద్దలు, కాలనీలోని ప్రజలు పాల్గొన్నారు.

సోనియా జన్మదిన వేడుకలు



జిల్లా కేంద్రంలో సోనియాగాంధీ చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

గద్వాల : మాజీ ఏఐసీసీ అధ్యక్షురాలు, ఎంపీ సోనియాగాంధీ జన్మదిన వేడుకలు సోమవారం జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. జిల్లా కేంద్రంలోని రాజీవ్ సర్కిల్‌లో సోనియాగాంధీ చిత్రపటానికి పాలభిషేకం చేశారు. జిల్లా ప్రభుత్వాసుపత్రిలో ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి తనయుడు బండ్ల సాయిసాకేత్ రెడ్డి చేతుల మీదుగా పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ గంజిపేట శంకర్, తిరుమలేష్, మహేష్ పాల్గొన్నారు.

అయిజలో..

అయిజ: మండల కేంద్రంలో కాంగ్రెస్ నాయకురాలు సోనియా గాంధీ పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు శ్రీధర్, శేక్షావలి ఆచారి పాల్గొన్నారు.

రోగులకు పండ్లు పంపిణీ..

మానవపాడు: మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సోనియాగాంధీ జన్మదినం సందర్భంగా కాంగ్రెస్ నాయకులు రోగులకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ పురుషోత్తం, మాలిక్‌బాషా పాల్గొన్నారు.

కేక్ కట్ చేసిన కాంగ్రెస్ నాయకులు..

శాంతినగర్ : కాంగ్రెస్ నాయకురాలు సోనియా గాంధీ జన్మదిన వేడుకల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో అలంపూర్ మార్కెట్ యార్డ్ చైర్మన్ దొడ్డెప్ప, వైస్ చైర్మన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఎర్రవల్లిలో..

ఎర్రవల్లి: మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు వెంకటేష్ యాదవ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకురాలు సోనియా గాంధీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో సోమనాద్రి, రుక్మాందర్‌రెడ్డి పాల్గొన్నారు.

అలంపూర్‌లో..

అలంపూర్ : పట్టణంలో కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీ జన్మదిన వేడుకలు కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్యాంసుందర్ రావు, మండల అధ్యక్షుడు రాము, పట్టణ అధ్యక్షుడు దేవరపోగు నరసింహ తదితరులు పాల్గొన్నారు.

పోలింగ్ బూత్‌లు పరిశీలించిన డీపీఓ

రాజోళి: మండల కేంద్రంలోని పోలింగ్ బూతులను సోమవారం డీపీఓ శ్యాంసుందర్ పరిశీలించారు. గతంలో ఏర్పాటు చేసిప బూత్‌లను పరిశీలించి వివరాలను అడిగి తెలసుకున్నారు. విద్యుత్ సరఫరా, తాగునీరు, ఇతర మౌలిక వసతులపై ఆరా తీశారు. బూత్‌ల్లో సౌకర్యాల కల్పనలో ఇబ్బందులు తలెత్తకుండా చూసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ ఖాజా మొయినుద్దీన్ తదిదరులు పాల్గొన్నారు.

జిల్లా కార్యవర్గం ఎన్నిక

ఉండవెల్లి : మండలంలోని డి.బూడిదపాడులోని ఆర్డీఎస్ క్యాంప్ కార్యాలయంలో ఇరిగేషన్ డివిజన్ నెంబర్‌- 4లో భాగంగా వర్క్ చార్జి సిబ్బందిని రాష్ట్ర ఇంజినీరింగ్ డిపార్ట్‌మెంట్స్ మెయింటెన్స్ అండ్ ప్రాజెక్ట్ ఉద్యోగుల అసోసియేషన్ రాష్ట్ర కార్యవర్గం ఆధ్వర్యంలో జిల్లా కమిటీని ఎన్నుకున్నట్లు వెంకట్‌రెడ్డి, షేక్ మహబుబ్, జహీంగీర్ బాషా తెలిపారు. సోమవారం ఆర్డీఎస్ క్యాంప్ కార్యాలయంలో జిల్లా గౌరవ అధ్యక్షుడిగా జహంగీర్ బాబా, అధ్యక్షుడిగా ప్రభాకర్ రావ్, జనరల్ సెక్రటరీగా శాలీపాషా, కృష్ణ, సుధాకర్, మద్దిలేటి నారాయణ, చిన్న హనుమంతును ఎన్నుకున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో వర్క్ చార్జి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.